# దువ్వెన

## మినీ కథ

ఈడుపుగంటి లక్ష్మణరావు

ఇటీవలే ఓ వివాహమహోత్సవానికి భాగ్యనగరం వెళ్ళడం జరిగింది.

వసతి ఏర్పాట్లన్నీ స్టార్ హోటళ్ళలోనే జరిగాయి. వచ్చినవాళ్ళలో వయోవృద్ధుణ్ణి నేనే అనుకుంటా. పెళ్ళికి ముందు కుర్రాళ్ళంతా ముస్తాబవుతున్నారు, రకరకాల మేకప్‌లతో. కాని అందరి జేబుల్లోనూ తప్పనిసరిగా దువ్వెనలు మాత్రం ఉంచుకోడంలో ఎవరూ వెనుకబడలేదు. ఒకరి దువ్వెన మాత్రం కనబడలేదట—ఆ దువ్వెన లేకపోతే పెళ్ళి ఆగిపోతుందనేలా ముఖం పెట్టి బెల్ కొట్టి బేరర్‌ని పిలిచాడు - అప్పటికి 11 గంటలు అవడంతో 10 గంటలకే సర్వీస్ క్లోస్ అని తెలిసి దిగాలు పడుతున్నాడు.

నాలో నాకు నవ్వొచ్చి "Is it assencial ?" అన్నాను. "Yes it is, It you dont mind, you please give your comb" అన్నాడు.

ఆనందంగా నా సంచిలో మా శ్రీమతి నా కోసం ఉంచిన కొమ్ము దువ్వెన తీసి యిచ్చాను.

"యిదేం దువ్వెనండీ అమ్మమ్మలనాటి దువ్వెన" అంటూ (అప) హాస్యం చేశాడు.

నేను నవ్వుకుంటూనే "నాయనా యీ దువ్వెన తయారుచేయబడ్డ కొమ్ముగల పశువులు బ్రతికీ చచ్చీ కూడా పదిమందికి ఉపయోగపడుతున్నాయి. మనము దానితో పోల్చుకుంటే చచ్చాక ఎలాగూ ఉపయోగపడడంలేదు. బతికుండగానే ఏదైనా ఓ మంచిపని చేసి మానవజన్మ అన్నింటిలోనూ చరితార్థమైనదని నిరూపించు పోనీ" అన్నాను.

ఐతే తను "తప్పనిసరిగా కళ్ళదానం చేస్తా"నని శపథం చేసేడతను.

హాట్స్ ఆఫ్ టు కొమ్ము దువ్వెన. ■